శ్రీమతే నారాయణాయ నమః

శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి ప్రత్యక్ష పర్యవేక్షణలో..

# శ్రీ భీష్మైకాదశి ప్రయుక్త

# శ్రీవిష్ణు సహస్రనామ విరాట్ పారాయణము



తేది:
18.02.2016

మధ్యాహ్నం
3 గం॥ నుండి

వేదిక:
ఉద్దండరాయునిపాలెం,
అమరావతి,
గుంటూరుజిల్లా.

భగవద్బంధువులకు
శుభాహ్వానం



## జై శ్రీమన్నారాయణ!
## శ్రీమతే రామానుజాయ నమః

**ప్రియ భగవద్బంధువులారా!**

మాఘశుక్లపక్ష ఏకాదశిరోజున శ్రీవిష్ణు సహస్రనామ జయంతిగా జరుపుకుంటామన్నాము. దీనిని భీష్ముడు పాండవులకు బోధించగా శ్రీకృష్ణుడు కూడా స్వయంగా విన్నాడు. ఏది చేసి ఇంతటివాడివయ్యావో చెప్పి, ఏది సారవంతమని భావిస్తున్నావో అది మాకు చెప్తే మేము కూడా దానిని ఆచరిస్తామని ధర్మరాజు వినయంగా భీష్మపితామహులను కోరాడు. భీష్మునికి ఆ సమయంలో అన్ని స్ఫురించే వరం శ్రీకృష్ణుడు ఇచ్చాడు. అంతకు పూర్వమే శ్రీకృష్ణుడు అర్జునునకు భగవద్గీత బోధించాడు. అయినా శ్రీకృష్ణుడు భీష్ముడినే తత్త్వం బోధించమని కోరాడు. గుణానికి, జ్ఞానానికి నేను సముద్రములాంటి వాడవని శ్రీకృష్ణుడు భీష్ముని కొనియాడుతూ, సారమగు దానిని పాండవులకు బోధించమన్నాడు. సప్తమి, అష్టములలో బోధన జరిగినా, ఏకాదశినాడే లోకానికి ఆవిష్కృతమైనది.

**'గేయం గీతా నామసహస్రం'** అన్నారు శ్రీ శంకరులు! మహాభారతసారమన్నారు ఈ సహస్రనామాన్ని! భగవద్గీత, వేదాలతో సమానం శ్రీవిష్ణుసహస్రనామం! మూడు మతాలవారూ భాష్యాలు నిబంధించారు. పార్వతీదేవికి, శంకరునికి అతి ప్రియమైనది శ్రీవిష్ణుసహస్రనామం. భీష్ములకు ఆచార్య పదవినికూడా ప్రసాదించింది ఈ శ్రీవిష్ణుసహస్రనామం శ్రేయస్సునీ, ప్రేయస్సునీ సమకూర్చేది శ్రీవిష్ణుసహస్రనామం!

**"రోగార్తో ముచ్యతే రోగాత్, బద్ధోముచ్యేత బంధనాత్, భయాత్ ముచ్యేత భీతః, అచలాం శ్రియమాప్నోతి, శ్రేయః ప్రాప్నోతి అనుత్తమం"**

చికిత్సలేని వ్యాధులకు కూడా శ్రీవిష్ణుసహస్రనామమే దివ్యౌషధంగా ప్రతిపాదించారు. సూతికా బాలగ్రహ పీడాదులకు ప్రతిక్రియగా సహస్రనామాన్ని పేర్కొన్నారు.

ఈనాటి ఈ కలుషపూరిత వాతావరణం బాగుపడాలని, ప్రకృతిమాత ఈతిబాధలు లేకుండా కళకళలాడాలని, సస్యశ్యామలమైన మన దేశంలో క్షామాలు పోయి, భూకంపాది పీడలు తగ్గి ప్రజలంతా క్షేమమార్గంలో పయనించాలని, సదాచార్య కృప సదా మన జీవితాలను నూతనంగ ఉంచాలని భగవంతుని ప్రార్థిస్తూ...

విరాట్ శ్రీవిష్ణుసహస్రనామ పారాయణ మన జగదాచార్యులైన శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్‌స్వామివారి శ్రీముఖంగా ఉపదేశాత్మకంగా 18.2.2016వ తేదీన, గుంటూరుజిల్లా **నూతన రాజధానికై శంకుస్థాపన జరుపుకున్న అమరావతీప్రాంత, ఉద్దండరాయునిపాలెం గ్రామంలో** సాగుతోంది. ఇది మనది. మీరు సపరివారంగా వచ్చి, ఉపదేశం పొంది, మీమీ అభీష్టాలను, సంకల్పాలను నెరవేర్చుకోండి!

రండి! అందరం కలసి ఒక్కసారిగా పారాయణ చేద్దాం!

లోకాన్ని సుభిక్షంగా ఉంచుదాం!!

అందరం కలిసి ఆనందంగా జీవించేట్లు ప్రార్థిద్దాం!!!

**జై శ్రీమన్నారాయణ!**


వివరములకు

**98663 99790**

**98481 11368**

**99598 35470**

ఇట్లు
భారత ధార్మిక విజ్ఞాన పరిషత్
వికాసతరంగిణి